# సీమ వార్త
తెలుగు దినపత్రిక

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

పేజీలు : 4 | సోమవారం 23 మార్చి 2026



## పారదర్శకంగా కానిస్టేబుళ్ల బదిలీలు
### సీనియారిటీ ప్రాతిపదికగా జిల్లా ఎస్పీ చర్యలు





**పుట్టపర్తి, మార్చి 24 ( సీమవార్త ):**

చాలా కాలంగా బదిలీల కోసం ఎదురుచూస్తున్న ఆశావహ పోలీసుల ఆశలు తీర్చుతూ సత్యసాయి జిల్లా పోలీస్ శాఖలో బదిలీలు జరిగాయి. జిల్లా ఎస్పీ శ్రీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్. పర్యవేక్షణలో పారదర్శకంగా, నిబంధనల మేరకు పోలీస్ సిబ్బంది సీనియార్టీ ఆధారంగా కానిస్టేబుల్ ల బదిలీలు నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ. ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ తెలిపారు. ఆదివారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో 190 మంది కానిస్టేబుళ్లకు జిల్లా ఎస్పీ . కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్వహించి బదిలీల ప్రక్రియను పూర్తిచేశారు. జిల్లాలోని ఐదు సబ్ డివిజన్లో ఒకే పోలీస్ స్టేషన్లో ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సిబ్బంది జాబితాను సిద్ధం చేసి కౌన్సిలింగ్ కు పిలిచారు. ముందుగా ఐదేళ్లు పూర్తి చేసుకున్న సీనియార్టీ జాబితాను ప్రొజెక్టర్ పై ప్రదర్శించారు. జిల్లాలో ఉన్న సిబ్బంది ఖాళీలను అందులో చూపించారు. బదిలీల ప్రక్రియకు కొలమానమైన నిబంధనలు జిల్లా ఎస్.పి స్పష్టంగా వివరించారు. అనంతరం సీనియార్టీ ప్రకారం నిబంధనలు అనుసరించి ఒక సబ్ డివిజన్ నుండి మరొక సబ్ డివిజన్ కు సిబ్బంది కోరుకున్న చోటుకి బదిలీ చేశారు. బదిలీల ప్రక్రియ యావత్తూ పారదర్శకంగా జరగడంతో సిబ్బంది సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ బదిలీల కౌన్సిలింగ్ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అంకిత సురాన, ఐపీఎస్., ఏవో వేణుగోపాల్ ,స్పెషల్ బ్రాంచ్ సిఐ. వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ నాగరాజు,డిపిఓ సిబ్బంది మస్తాన్, సూర్య తేజ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో ప్రతిరోజూ పండుగే..

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత.. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం

ఎంఎస్ఎంఈ పార్కుల్లో బీసీలకు ప్రాధాన్యం.. బీసీలకు ఆర్థిక, రాజకీయ గుర్తింపు టీడీపీతోనే...

బీసీ రక్షణ చట్టం తుది ముసాయిదా సిద్ధం.. త్వరలోనే చట్టానికి తుది రూపు

జగన్ హయాంలో బీసీల హక్కులు భూ స్థాపితం : మంత్రి సవిత ధ్వజం

నూజివీడులో వడ్డే ఓబన్న విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రులు సవిత, కొలుసు పార్థసారథి



**పుట్టపర్తి డెస్క్ (నూజివీడు) మార్చి 22 సీమ వార్త.**

సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో రాష్ట్రంలో ప్రతి రోజూ పండగేనని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత ఆనందం వెలిబుచ్చారు. ఎంఎస్ఎంఈ పార్కుల్లో బీసీలకు ప్రాధాన్యమిస్తున్నామన్నారు. వడ్డెర్లను ఎస్టీలో చేర్చే విషయమై సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. ఏలూరు జిల్లా నూజివీడులో ఆదివారం జరిగిన స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో - మిగతా3లో








# అభివృద్ధిలో వెనకడుగు లేదు

చేసింది చెప్పుకోవడంలోనే వెనుకంజ

....రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ఎంపీ పార్థసారథి వ్యాఖ్య

....ముత్తవకుంట్లలో పండుగ వాతావరణంలో 33/11 కేవీ సబ్ స్టేషన్ ప్రారంభం

...మొత్తం 4.10కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం

...సీసీ రోడ్ల నిర్మాణంలో రాష్ట్రంలోనే రాప్తాడు టాప్ అన్న ఎంపీ పార్థసారథి

...చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్న ఎమ్మెల్యే పరిటాల సునీత




# నాడు ఇంటింటికి సంక్షేమ నిధులు చేరేవి.

.....వడిగేపల్లి గ్రామంలో కాఫీ విత్ క్యాడర్... క్యాడర్లో ఉత్సాహాన్ని నింపుతున్న ఉషశ్రీ.

.... స్థానిక ఎన్నికల్లో సత్తా చూపుతామంటున్న పార్టీ శ్రేణులు.

... పాల్గొన్న...జిల్లా అధ్యక్షురాలు, ఉషశ్రీ, చరణ్, రెడ్డి

**గోరంట్ల మార్చి 22 సీమ వార్త.**

గోరంట్ల మండల కేంద్రంలోని వడిగేపల్లి పంచాయతీలోని వడిగేపల్లి గ్రామం నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రతి గడపగడపకు వెళ్లి ప్రతి ఒక్కరిని పలకరిస్తూ, నాడు జగనన్న ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రజలకు ఏ లోటు లేకుండా ప్రతి కుటుంబానికి ప్రతి ఏడాది సంక్షేమ పథకాలు అందించామని గుర్తు చేశారు, ఇప్పుడున్న ఈ కూటమి ప్రభుత్వం ప్రజలకు మాయమాటలు చెప్పి మభ్య పెట్టే విధంగా లేనిపోని హామీలు ఇచ్చి గెలిచిన తర్వాత ప్రజలను తీవ్రంగా అన్యాయం చేశారని ప్రతి ఒక్కరికి వివరించిన మాజీ మంత్రివర్యులు, శ్రీ సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి ఉషశ్రీ చరణ్ దంపతులు. ఈ కార్యక్రమంలో మంటలు కన్వీనర్ వెంకటేష్, పట్టణ కన్వీనర్ మేదర శంకర, జిల్లా ఉపాధ్యక్షులు నార్సింపల్లి రఘురామిరెడ్డి, పోతుల రామకృష్ణారెడ్డి, బూదిలి శ్రీనివాసరెడ్డి, మాజీ డీలర్ అశ్వర్థ రెడ్డి, సుబ్బు రాయల్, కమ్మవారిపల్లి వెంకట రంగారెడ్డి, బాబావలి, సంపత్ కుమార్, గంగిరెడ్డి,గుడిసె నాగరాజు తదితరులు పాల్గొన్నారు. గోరంట్ల మండల ప్రజా ప్రతినిధులు, మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు మరియు వడిగేపల్లి పంచాయితీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురం ఆర్ట్స్ కాలేజీలో ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్న మాజీ మంత్రి రఘువీరా

**మడకశిర మార్చి 22 సీమ వార్త:** అనంతపురం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల వేదికగా 1975-1978 బీకాం బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం అత్యంత ఘనంగా జరిగింది. దశాబ్దాల కాలం తర్వాత నాటి మిత్రులంతా ఒకే చోట చేరి, తమ కళాశాల రోజులను గుర్తు చేసుకున్నారు. ఈ వేడుకకు అదే కళాశాల పూర్వ విద్యార్థి, మాజీ మంత్రి , ప్రస్తుత సి డబ్ల్యూ సి సభ్యులు ఎన్. రఘువీరా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

విద్యార్థి దశలో తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను, అలాగే తనతో పాటు చదివిన జూనియర్లను రఘువీరా రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. నీలకంఠాపురం దేవస్థానముల శేష వస్త్రాలతో వారిని ఘనంగా సత్కరించి, తన భక్తిని వినయాన్ని చాటుకున్నారు. తన రాజకీయ ప్రస్థానానికి పునాది పడిన






ఆర్ట్స్ కాలేజీతో ఉన్న అనుబంధాన్ని, జూనియర్లతో గడిపిన క్షణాలను ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. పదవులు ఎన్ని ఉన్నా, విద్యార్థిగా నాటి మిత్రులతో గడపడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. "కళాశాల అనేది కేవలం డిగ్రీలు ఇచ్చే చోటు మాత్రమే కాదు, జీవితాంతం నిలిచిపోయే బంధాలను ఇచ్చే వేదికగా ఉండాలని సి డబ్ల్యూ సి మెంబర్ రఘువీరారెడ్డి పిలుపునిచ్చారు.

# పేద పిల్లలు తినే పౌష్టిక ఆహారంపై గరకపాటి నరసింగరావు మాట్లాడిన మాటలు బాధాకరం. డి హెచ్ పి ఎస్

**మడకశిర మార్చి 22 సీమ వార్త:** అరవై దాటితే అరలు మరలు అన్నా చెందాగ వుంది గరికపాటి నరసింహా రావు మాటలని దళిత హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం ఆర్ హనుమంతు అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మానవత్వం లేని పాండిత్యం వృధా అన్నారు, ఈ మధ్యనే తన ప్రసంగంలో నరసింహారావు మాట్లాడుతూ వేలా సంవత్సరాలుగా దళితులకు అగ్రవర్ణాల వారి వల్ల జరిగిన అన్యాయాల పట్ల చాలా అవగాహనతో మాట్లాడారు . పెత్తందారీ,పితృస్వామ్య వ్యవస్థల తరపున బహిరంగంగా



క్షమాపణ కూడా చెప్పారు,అందుకే ఆయన అంటే గౌరవం ఉంది. కానీ పేద పిల్లలకు ప్రభుత్వం మధ్యాహ్న భోజనంలో ఇస్తున్న కోడిగుడ్డు మీద ఆయన మాట్లాడిన మాటలు వింటే ఆయనమీద అసహ్యం వేస్తుంది.ఎన్ని శాస్త్రాలు చదివిన తన తోటి మనిషి పట్ల ,నిరుపేద పిల్లల పట్ల సానుభూతి లేకపోతే ఆ పాండిత్యం వృధా కాదా అని ప్రశ్నించారు.ఇంట్లో పిల్లలకి భోజన పెట్టలేని పేద తల్లిదండ్రులు చదువు ఎలా చెప్పిస్తారు? ఆ పిల్లల్ని పనిలో పెడతారు చదువు లేకుండా ఆ పిల్లలు చాకిరీ చేస్తూ జీవితాల్ని ముగిస్తారు . కనీసం ఒక పూట భోజనం దొరుకుతుంది అంటే ఆ పిల్లలని బడికి పంపుతారు. ఇంగితం ఉండాలి కదా గరికపాటి అని ప్రశ్నించారు.

# అతి తక్కువ సమయంలో అందరి సహకారంతో అన్ని రంగాల్లో మున్సిపాలిటీ అభివృద్ధి

**మడకశిర మార్చి 22 సీమ వార్త:** పట్టణ పార్టీ కమిటీలు , డిజిటలైజేషన్ పూర్తి చేయడంలో పట్టణ నాయకులు కార్యకర్తల భాగస్వామ్యం గురించి ప్రస్తావిస్తూ అందరి కష్టం అందరికీ పార్టీ పట్ల ఉన్న నిబద్ధత వల్లనే ఇది సాధ్యమైందని వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వై ఎన్ రవి శేఖర్ రెడ్డి , బార్ కౌన్సిల్ అధ్యక్షులు అశ్వత్త నారాయణ తెలిపారు. దివంగత డా. వైఎస్ రాజశేఖరరెడ్డి స్పూర్తితో,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆశయాలతో, వైఎస్సార్సీపీ జెండాకి కట్టుబడి, ఎన్ని ప్రలోభాలు పెట్టినా లొంగకుండా, పార్టీ మారకుండా వైసీపీ జెండానే మా ఎజెండా అని ఎలుగెత్తి చాటిన మడకశిర మున్సిపాలిటీ కౌన్సిలర్లు , మాజీ చైర్మెన్ లక్ష్మి నరసమ్మ జయరాజు , మాజీ వైస్ చైర్మన్ రామ చంద్రారెడ్డి , రిహానా ఆన్సర్ ఖాన్, తిమ్మక్క అంజన్ , సరస్వతమ్మ శ్రీనివాసులు , సతీష్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు ఎస్ ఎన్ కృష్ణమూర్తి , సైఫుల్లా , ఫక్రుద్దిన్ కి ధన్యవాదాలు తెలుపుతూ వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వై ఎన్ రవి శేఖర్ రెడ్డి బార్ కౌన్సిల్ అధ్యక్షులు అశ్వత్త నారాయణ ఆదివారం వైస్ చైర్మెన్ రామ చంద్రారెడ్డి స్వగృహంలో ఐదు సంవత్సరాల పదవీ కాలం పూర్తి చేసుకున్న కౌన్సిలర్ లు కో ఆప్షన్ సభ్యులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా రవి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రలోభాలకు లొంగకుండా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మీద అభిమానంతో పార్టీ మారని ఈ కౌన్సిలర్ లు, కో ఆప్షన్ సభ్యులే నిజమైన లీడర్లు అని కొనియాడారు, అశ్వత్త నారాయణ మాట్లాడుతూ బయట కొందరు మాట్లాడుకునే విధంగా పట్టణంలో వైసీపీ వీక్ గా లేదని అందరు సమిష్టిగా కృషి చేస్తే ఇక్కడ మళ్ళీ వైసీపీ జెండా ఎగుర వేయడం అసాధ్యం కాదని తెలిపారు.



ఈ ఐదు సంవత్సరాలు వారు చేసిన సేవలు, కష్ట కాలంలో పార్టీకి వారు అందించిన తోడ్పాటును గుర్తు చేసుకుంటూ మడకశిర టౌన్ వైఎస్సార్సీపీ కుటుంబ సభ్యులు కౌన్సిలర్ లు కో ఆప్షన్ సభ్యులను కరతాళ ధ్వనులతో అభినందించారు.

రెండు గంటలు సుదీర్ఘంగా జరిగిన ఈ సన్మాన సభలో కో ఆప్షన్ సభ్యులు కృష్ణమూర్తి మాజీ వైస్ చైర్మెన్ రామ చంద్రారెడ్డి , మాజీ చైర్మెన్ తనయుడు జయరాజు , అన్సర్ , ఫకృద్దిన్ ఇతర నాయకులు ఈ ఐదు సంవత్సరాలు జరిగిన సంఘటనలను నెమరు వేసుకుంటూ వారు ఎదుర్కొన్న ఒడిదుడుకులను ప్రస్తావిస్తూ ఎంత కష్టం వచ్చినా వైసీపీ జెండా ను వదిలే ప్రసక్తే లేదని నొక్కి మరి చెప్పారు. చివరగా ప్రతి ఒక్కరినీ పేరు పేరునా అభినందిస్తూ శాలువాలు మరియు పూల హారాలతో సత్కరించి , ఉగాది మరియు రంజాన్ పండుగలను పురస్కరించుకుని అందరికీ స్వీట్లు పంచిపెట్టడం జరిగింది. సమావేశంలో పట్టణ మాజీ కన్వీనర్ సతీష్ ఉపాధ్యక్షులు మధు, మున్సిపల్ వింగ్ అధ్యక్షులు ఆరోన్ భాష, సీనియర్ నాయకులు తిమ్మప్ప, జగన్నాథ్ రెడ్డి, పట్టణ కార్యదర్శులు నరసింహా స్వామి, అంజలి , బాబా ఫకృద్దిన్, మారుతి, వార్డు అధ్యక్షులు వెంకటేష్,సుధీర్, రాజ శేఖర్, మాళప్ప, రమేష్, చిరంజీవి, మారుతి, రంగనాథ్, గోపాల్, శబరిష్, మణికంఠ, ఇతర నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుల కోసం పాటుపడే గంగిరెడ్డి సేవలు కొనసాగిస్తాం

**మడకశిర మార్చి 22 సీమ వార్త:** రైతుల కోసం అనునిత్యం పాటుపడే గంగిరెడ్డి సేవలను కొనసాగిస్తామని రైతు సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని గంగిరెడ్డి సంస్మరణ సభ రహదారులు విశ్రాంతి భవనం నందు నిరంతరం రైతుల కోసం మడకశిర ప్రాంత చెరువులకు నీరు నింపాలనే తపనతో మడకశిర బైపాస్ కెనాల్ ను పూర్తి చేయాలని అనునిత్యం పరితపించిన గంగి రెడ్డి ఆశయాలను కొనసాగిస్తామని సంఘం సభ్యులు తెలిపారు .కామ్రేడ్ గంగిరెడ్డి సంస్మరణసభ అధ్యక్షులు ఉమ్మడి అనంతపురం జిల్లా పట్టు రైతుల సంఘం అధ్యక్షులు కె సోమకుమార్ అధ్యక్షతన ఘన నివాళి అర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు . సుధాకర్ , టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డా శ్రీనివాస్ మూర్తి , కుంచితి వక్కలిగా రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, క్లస్టర్ ఇంచార్జ్ మాజీ సర్పంచ్ గుండుమల చంద్రప్ప ,, రైతు సంఘం మాజీ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి , ఓ పి డి ఆర్ శ్రీనివాసులు గ, సిరికల్చర్ ఏడి హనుమంత నాయక్ , బిజెపి ఉపాధ్యక్షులు పురుషోత్తం , కాంగ్రెస్ మండల కన్వీనర్ మంజునాథ , సిపిఐకార్యదర్శి ముస్తాక్ గారు, కెవిపిఎస్ రామాంజనేయులు, రైతు సంఘం జిల్లా సభ్యులు వైబి హళ్లి యోగానంద ,అక్కంపల్లె రామక్రిష్ణరెడ్డి,, ఆర్ పి ఐ ఎం యం. సోమన్న మౌర్యన్,వేమారెడ్డి, నరసేగౌడు, హనుమంతరాయప్ప , హనుమంతు, గోవింద్ ఇతర రైతులు, పట్టణ వాసులు అధిక సంఖ్యలో పాల్గొని నివాళులు అర్పించారు.



## అనంతలో.... నూతన కమిటీ సమావేశం.

... క్రికెట్ విజేత నీలం అశోక్ సన్మానం.

**గోరంట్ల మార్చి 22 సిమ వార్త:** అనంతపురం ఉపాధ్యాయ భవనం లో ఆదివారం ఏపీ సీపీఎస్ ఈఏ సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. సభ్యులందరూ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం కార్యవర్గ సభ్యులు మరియు హాజరైన అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు కలసి గత నెలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఉపాధ్యాయ లీప్ క్రికెట్ టోర్నమెంట్ మొట్టమొదటి విజేత అయిన శ్రీ సత్యసాయి జిల్లా జట్టు ప్రధాన ఆటగాళ్లు నీలం అశోక్ మరియు పాలెల రామాంజనేయులు యాదవ్ లను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ సిపిఎస్ ఈఏ కర్నూలు బాధ్యులు రాంభూపాల్ రెడ్డి , స్థానిక సిపిఎస్ నాయకులు కళ్యాణ్ చక్రవర్తి , ప్రభాకర్ , రమేష్ కుమార్ , రామన్న , గోపాలప్ప, రవికుమార్ , నవీన్ కుమార్, మురళీకృష్ణ , హరి, యుగంధర్, శర్మాస్, అర్చన, ఎర్రిస్వామి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.




## ఆర్ డి టి కి అండగా అఖిలపక్ష కమిటీ

రఘువీరా రెడ్డికి వినతి పత్రం అందజేత.

**మడకశిర మార్చి 22 సీమ వార్త**

ఆర్డీటీ ఎఫ్ సి ఆర్ ఏ లైసెన్స్ పునరుద్ధరణ కోసం చొరవ చూపాలని విజ్ఞప్తి అఖిలపక్షం నాయకులు విజ్ఞప్తి చేశారు. రాహుల్ గాంధీ ద్వారా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేయాలని ఈ సందర్భంగా వారు రఘువీరారెడ్డికి వినతిపత్రం అందజేశారు. వెనుకబడిన అనంతపురం జిల్లాలో ఆర్డీటీ సేవలు నిలిచిపోకుండా చూడాలని విన్నపం.పేదల పాలిట సంజీవనిగా ఉన్న ఆర్డిటి ఆసుపత్రులు, విద్యా సంస్థల భవిష్యత్తుపై ఆందోళన. కేంద్రం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని అఖిలపక్షం కోరిక కోరిక మేరకు ఈ విషయాన్ని రాహుల్ గాంధీ దృష్టికి తీసుకొని వెళ్లడం జరుగుతుంది అని సిడబ్ల్యుసి మెంబెర్ రఘువీరారెడ్డి వారికి తెలియజేశారు.



## ఇంటి స్థలాల కోసం సిపిఐ రాష్ట్రవ్యాప్త ఆందోళన



**ఓబులదేవరచెరువు (మార్చ్23)సీమ వార్త:** సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వివిధ డిమాండ్లతో కూడిన పోస్టర్లను ప్రదర్శిస్తూ ఈనెల(మార్చి24న) రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనకు నాయకులు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఆదివారం సిపిఐ నాయకులు మండల కార్యదర్శి చలపతి నాయుడు,సహాయ కార్యదర్శి సుధాకర్, నాయకులు వెంకటరమణ,మహిళా అధ్యక్షురాలు రత్నాబాయి తదితరులు పోస్టర్లను విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నిరుపేదలకు ఇంటి స్థలాలు అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో నివసిస్తున్న వారికి మూడు సెంట్ల ఇండ్ల నివాస స్థలం తో పాటు ఇల్లు నిర్మించుకునేందుకు మూడు లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే సాగు భూమిలేని నిరుపేదలకు భూ పంపిణీ ద్వారా భూమి ఇవ్వాలన్నారు.అర్హులైన వారికి రేషన్ కార్డులు పంపిణీ వెంటనే చేపట్టాలన్నారు.సిపిఐ ఆధ్వర్యంలో పలు డిమాండ్ల పరిష్కారానికి ఈనెల 24న రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం చేపడుతున్నట్లు వెల్లడించారు.ఈ ప్రజా సమస్యల పరిష్కార ధర్నాలో పార్టీ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## రాష్ట్ర బాలుల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులకు ఘనంగా సన్మానం



**మడకశిర మార్చి 22 సీమ వార్త :**ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గా నూతనంగా ఎన్నికైన సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి ని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసిన ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ జేఏసీ జిల్లా అధ్యక్షుడు అమర్ యాదవ్, టీడీపీ నేతలు ఈశ్వరయ్య, మల్లికార్జున తదితరులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ శ్రీనివాస్ మూర్తి ఎన్నో ఉన్నత పదవులు పొందాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## -- ఆటో డ్రైవర్లకు పలు సూచనలు ఇచ్చిన సీఐ, ఎస్ఐ

-- నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయకండి- ట్రాఫిక్ నియమాలు పాటించలన్న సీఐ, ఎస్ఐ



**సోమందేపల్లి మార్చి 22 సీమ వార్త :**మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో సిఐ రాఘవన్, ఎస్ఐ సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం ఆటో డ్రైవర్ల కు పలు సూచనలు ఇచ్చారు.సిఐ మాట్లాడుతూ మీరందరూ ఆటోలు తోలుకుంటూ జీవనం సాగిస్తున్నారని నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వల్ల ఎన్నో ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయన్నారు. నిత్యం ప్రయాణికులను వారి గమ్యస్థానానికి క్షేమంగా చేర్చే మీరు కూడా సురక్షితంగా ఇళ్లకు చేరుకోవాలంటే ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. అనంతరం ఎస్ఐ సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ ఆటోలలో ముందర సీట్లలో ప్రయాణికులను కూర్చోబెట్టుకుని డ్రైవింగ్ చేస్తే ప్రమాదమని, పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లాలన్నారు. అదేవిధంగా రాంగ్ రూట్ లో వెళితే ప్రమాదాలు జరుగుతాయని, అతివేగంతో వాహనాలను నడపకూడదని తెలిపారు. ఆటోలను కండీషన్ లో పెట్టుకోవాలని, డ్రైవింగ్ లైసెన్స్ యూనిఫాం వేసుకుని నడపాలన్నారు. ముఖ్యంగా మీరు మద్యం, గంజాయి సేవించి ఆటోలను నడిపి మీ జీవితాలను నాశనం చేసుకోవద్దని అలాగే మీ కుటుంబం గురించి ఆలోచించాలన్నారు.మీ పిల్లలు మీలాగే ఆటోలు తోలకుండా బాగా చదివిస్తే మాలాగా ఓ పోలీస్ ఓ లాయర్ లేదా ఇంకా పై స్థాయి అధికారులు అవుతారన్నారు. ఎవరైనా ట్రాఫిక్ కు అంతరాయం కలిగించిన ఆటో స్టాండ్ లలో గొడవపడిన ప్రయాణకులకు ఇబ్బంది పెట్టినా నాలో ఇంకో యాంగిల్ చూస్తారని ఆటో డ్రైవర్లకు ఎస్ ఐ ఘాటుగా హెచ్చరించారు.

## ఘనంగా ప్రపంచ జల దినోత్సవం....




**తనకల్లు, మర్చి 22 సీమవార్త న్యూస్.:** తనకల్లు మండల పరిధిలోని మొగిలిచెట్లు తండా లో జనజాగృతి సంస్థ ఆధ్వర్యంలో రాయలసీమ వాటర్ ఇనిషియేటివ్ ప్రాజెక్ట్ ద్వారా మొగిలిచేట్లతాండ గ్రామంలో ప్రపంచ జల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం నీటి సంరక్షణ, వర్షపు నీటి నిల్వ, భూగర్భ జలాల పెంపు మరియు నీటి వినియోగంలో మితవ్యయం గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం. గ్రామ రైతులు, మహిళా సంఘాల సభ్యులు, యువకులు, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ .. నీరు జీవనాధారం కాబట్టి ప్రతి ఒక్కరూ నీటిని ఆదా చేయాలని, వర్షపు నీటిని చెరువులు, కుంటలు, పంట పొలాల్లో నిల్వ చేసుకోవాలని నిపుణులు సూచించారు. రాయలసీమ ప్రాంతంలో వర్షపాతం తక్కువగా ఉండటం వల్ల ప్రతి నీటి చుక్కను సంరక్షించడం చాలా ముఖ్యమని తెలిపారు. నీటి పరిరక్షణపై ప్రతిజ్ఞ చేయించడంతో పాటు, చెట్ల నాటకం వంటివి నిర్వహించారు. గ్రామ స్థాయిలో నీటి బడ్జెట్ తయారీ, సాగునీటి సమర్థ వినియోగం, సహజ వ్యవసాయం ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించే మార్గాల గురించి వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజల్లో నీటి విలువపై అవగాహన పెరిగి, భవిష్యత్తు తరాలకు నీటిని సంరక్షించాల్సిన బాధ్యత మన అందరిదని తెలియజేశారు. ప్రపంచ జల దినోత్సవం కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో జనజాగృతి సంస్థ ప్రతినిధులు, రాయసీమ వాటర్ ఇనిషియేటివ్ సిబ్బంది,గంగాధర్ రెడ్డి, నాగరత్నమ్మ, హరిప్రసాద్ నాయక్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కు ఘనంగా సన్మానం



**మడకశిర మార్చి 22 సీమ వార్త** :నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ డాక్టర్ ఎం తిప్పేస్వామి కి మున్సిపల్ పరిధిలో వైస్సార్ పార్టీ మాజీ చైర్మన్ , మాజీ వైస్ చైర్మన్ లు కౌన్సిలర్లు కోఆప్షన్ మెంబర్లు ఆదివారం కృతజ్ఞతా సన్మాన సభ అద్భుతంగా జరిగింది. చైర్మన్ వైస్ చైర్మన్లు కోఆప్షన్ మెంబర్లు కౌన్సిలర్లు కలసి మాజీ ఎమ్మెల్యే స్వగృహం నందు ఏర్పాటుచేసిన కృతజ్ఞత సన్మాన సభ కార్యక్రమంలో చైర్మన్ తనయుడు జయరాజ్ వైస్ చైర్మన్ రామచంద్ర రెడ్డి అన్సర్ ఖాన్ అంజన్ శ్రీనివాస్ సతీష్ రెడ్డి కోఆప్షన్ మేంబర్లు సైఫుల్ల ఫక్రుద్దీన్ ఎస్ ఎన్ కృష్ణమూర్తి ఐదు సంవత్సరాల క్రితం మేము ఎవరో తెలియని ఈ ప్రపంచానికి మమ్మల్ని తెలియజేసిన మా రాజకీయ గురువు తండ్రి దేవుడు అని మన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎం తిప్పేస్వామి ని కొనియాడిన చైర్మన్ తనయుడు జయరాజ్. అదేవిధంగా మాకు ఆ స్థాయికి మించి మమ్మల్ని గుర్తించి మాకు ఇంత పెద్ద బాధ్యతను అప్పగించిన మన కి ఎల్లప్పుడూ మేము విధేయులై ఆయన వెంట నడుస్తామని కౌన్సిలర్లు కోఆప్షన్ నంబర్లు తెలియజేసినారు. వైయస్సార్ పార్టీక డాక్టర్ ఎం తిప్పేస్వామికి ఎల్లప్పుడూ విధేయులై ఉంటామని తెలియజేశారు. తొందరలో పార్టీ అధిష్టానం మన జగన్మోహన్ రెడ్డి మన ఎమ్మెల్యే తిప్పేస్వామి కి మరొకసారి అవకాశం ఇచ్చి మమ్మల్ని ఇంకా మంచి పదవిలో ఉంచడానికి తోడ్పడాలని తెలియజేసినారు.అదే విదంగా వచ్చిన ప్రతి ఒక్కరికి మంచి విందు ను మన ఎమ్మెల్యే ఏర్పాటు చేసినారు .అదేవిధంగా నియోజకవర్గంలోని అన్ని వివిధ పదవులు కలిగినటువంటి నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

## నరసింహ స్వామి పారవేటి ఉత్సవం





**తాడిమర్రి మార్చి 22 సీమ వార్త:** తాడమర్రి మండల పరిధిలోని ఏకపాదం పల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి పారవేటి ఉత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమం సాంప్రదాయ పద్ధతిలో కులాలకు మతాలకు రాజకీయాలకు అతీతంగా స్వామి వారి భక్తి భావనతో గ్రామమంతా కలిసికట్టుగా ఈ ఉత్సవ నిర్వహించుకుందురు ప్రతి సంవత్సరము ఉగాది పోయిన రెండు రోజులకు గ్రామంలో కొంతమంది యువకులు వేటకు వెళ్లి కుందేలును పట్టుకొచ్చి నరసింహ స్వామి వారి నీ మేళ తాళాల మధ్య మెరవనితో ఊరి బయటకు తీసుకువెళ్లి ఈ ఉత్సవం నిర్వహించుచున్నట్లు గ్రామస్తులు గ్రామ పెద్దలు తెలిపారు ఈ కార్యక్రమానికి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తాడిమర్రి ఎస్సై కృష్ణవేణి గట్టు బందోబస్తు నిర్వహించారు

## ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా



**మడకశిర మార్చి 22 సీమ వార్త:** మున్సిపాలిటీ పరిధిలో చీపులేటి 5 వార్డ్ పరిధిలో హిందూపూర్ రోడ్ లో ఉన్న మోటర్ కాలిపోవడంతో గ్రామ ప్రజలు నీరు లేవని తెలియజేయడంతో రెండు ట్యాంకర్ల ద్వారా నీటిని ఇళ్ల వద్దకు అందించడం జరిగింది. ఇందుకు సహకరించిన మున్సిపల్ అధికారులకు రవికుమార్ బూత్ ఇంచార్జ్, మారన్న గారి బీరప్ప, డీలర్ రాధమ్మ జాజప్ప, బూత్ కో ఇంచార్జ్ ఈశ్వర్, వీరికి గ్రామ ప్రజల తర ఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యోగ, ఉపాధ్యాయుల, పెన్షనర్ల ఆర్థిక సమస్యల పరిష్కారం కొరకు నిర్వహించే నిరాహార దీక్షకు అనుమతి ఇవ్వాలి



**మడకశిర మార్చి 22 సీమ వార్త:** యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్ల, సమస్యల పరిష్కారం కోసం ఒక రోజు నిరాహార దీక్ష అనుమతి కొరకు పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ శ్రీ సుబ్రమణ్యం కి యుటిఎఫ్ ప్రాతినిధ్యం కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ.. ఉద్యోగ, ఉపాధ్యాయుల పిఆర్సి ఏర్పాటు, పెండింగ్ డి.ఏ.లు, బకాయిల చెల్లింపు, మెమో నెంబర్ 57 వర్తింపు, సిపిఎస్ రద్దు తదితర ఆర్థిక సమస్యల పరిష్కారం కొరకు యుటిఎఫ్ రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపుమేరకు 2026 మార్చి 24వ తేదీ, మంగళవారం రోజున జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాలలో ఒకరోజు నిరాహార దీక్షలను చేపట్టనున్నట్లు యుటిఎఫ్ గౌరవాధ్యక్షులు కే. భూతన్న, జిల్లా కార్యదర్శి డి. నరసింహప్ప, మడకశిర మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.ఎన్. మాలింగప్ప మరియు వై. జోగప్ప మడకశిర తాలూకా సమన్వయకర్త టీ. మూడ్ల గిరియప్ప, గుడిబండ ప్రధాన కార్యదర్శి జి.ఎల్. కదురన్న, బి. నంజప్ప పి.ఓబన్న తెలిపారు. ఇందులో భాగంగా మడకశిర పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట మార్చి 24వ తేదీ, మంగళవారం రోజున నిర్వహించే ఒకరోజు నిరాహార దీక్ష కార్యక్రమం కొరకు పట్టణ సిఐ సుబ్రమణ్యం కి మడకశిర యూటీఎఫ్ జోన్ పక్షాన ప్రాతినిధ్యం చేశారు

తమ ప్రధాన డిమాండ్లను యుటిఎఫ్ నాయకులు తెలియజేస్తూ

. పిఆర్సి కమీషన్ చైర్మన్ ను వెంటనే నియమించాలి,

. 29% ఐ.ఆర్. వెంటనే ప్రకటించాలి. పెండింగ్ డి.ఏలు విడుదల చేయాలి. . ఉద్యోగుల, పెన్షనర్ల బకాయిల చెల్లింపుకు రూట్ మ్యాప్ ప్రకటించాలి.

సిపిఎస్ రద్దు చేయాలి. మెమో 57 ప్రకారం 2004కు ముందు నియామక ప్రక్రియ పూర్తి అయిన వారికి పాత పెన్షన్ అమలు చేయాలి. హెల్త్ కార్డుల, మెడికల్ బిల్స్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి. కోవిడ్ సమయంలో మరణించిన 953 పంచాయతీ రాజ్ ఉద్యోగ, ఉపాధ్యాయుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు కల్పించాలి. తదితర డిమాండ్లతో నిరాహార దీక్ష చేపడుతున్నట్లు యుటిఎఫ్ నాయకులు తెలిపారు.

## రాష్ట్రస్థాయి 104 ఉద్యోగుల క్రికెట్ పోటీల్లో ఘన విజయం సాధించిన సత్యసాయి జిల్లా జట్టు



**జిల్లా బ్యూరో పుట్టపర్తి మార్చి22 (సీమవార్త) :-** అనంతపురంలోని ఆర్డీటీ (=ఋ) స్టేడియం వేదికగా భవ్య హెల్త్ సర్వీసెస్ 104 ఉద్యోగుల రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. నేడు జరిగిన రసవత్తర పోరులో అనంతపురం మరియు శ్రీ సత్యసాయి జిల్లాల జట్లు తలపడ్డాయి. ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో శ్రీ సత్యసాయి జిల్లా జట్టు ఘనవిజయాన్ని అందుకుంది. టాస్ గెలిచి బరిలోకి దిగిన జట్ల మధ్య పోరు హోరాహోరీగా సాగింది. నిర్ణీత ఓవర్లలో శ్రీ సత్యసాయి జిల్లా జట్టు పటిష్టమైన స్కోరును సాధించింది. అనంతరం లక్ష్య ఛేదనలో బరిలోకి దిగిన అనంతపురం జట్టును శ్రీ సత్యసాయి జిల్లా బౌలర్లు కట్టడి చేశారు. వెరసి 19 పరుగుల తేడాతో శ్రీ సత్యసాయి జిల్లా జట్టు విజేతగా నిలిచింది. ఈ మ్యాచ్ విజయంలో గంగులప్ప కీలక పాత్ర పోషించారు. బ్యాటింగ్‌లో అద్భుత ప్రదర్శన చేస్తూ 39 పరుగులు సాధించిన ఆయన 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డును కైవసం చేసుకున్నారు. ఇక బౌలింగ్ విభాగంలో విజయ్ మరియు నాగార్జున చెరో మూడు వికెట్లు తీసి అనంతపురం జట్టును దెబ్బతీశారు. వీరిద్దరి ధాటికి ప్రత్యర్థి జట్టు లక్ష్యానికి చేరువలో నిలిచిపోయింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 104 ఉద్యోగుల మధ్య స్నేహపూర్వక వాతావరణంలో జరుగుతున్న ఈ పోటీలు క్రీడాకారుల్లో నూతనోత్సాహాన్ని నింపుతున్నాయి. గెలుపొందిన శ్రీ సత్యసాయి జిల్లా జట్టును తోటి ఉద్యోగులు, నిర్వాహకులు అభినందించారు.

## మాలేపాటి శంకరయ్య నాయుడు దశదిన కార్యక్రమంలో ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు





**టి సుండుపల్లి మార్చి 22 సీమ వార్త :**

మండల పరిధిలోని సాయన్న గారి పల్లి కు చెందిన శివరాం నాయుడు సురేష్ నాయుడు తండ్రి మాలేపాటి శంకరయ్య నాయుడు దశదిన కార్యక్రమానికి రాజంపేట ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు హాజరయ్యారు.

ఈ సందర్భంగా జగన్మోహన్ రాజు తెలుగుదేశం పార్టీ నాయకులతో మాలే పాటి శంకరయ్య చిత్రపటానికి పూల దండ వేసి ఘన నివాళి అర్పించి, శంకరయ్య కుటుంబ సభ్యులకు తన ప్రగాడ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చమర్తి జగన్మోహన్ రాజు ఒంటిమిట్ట జెడ్పిటిసి ముద్దు కృష్ణారెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ , పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రమౌళి, సింగల్ విండో డైరెక్టర్ సురేష్ నాయుడు,తిమ్మ సముద్రం గ్రామ అధ్యక్షుడు శివయ్య, రాయవరం గ్రామ అధ్యక్షులు రామ్ నారాయణ ,సీనియర్ నాయకులు రాజగోపాల్ నాయుడు, వేములయ్య, మోహన్ నాయుడు, మైనారిటీ నాయకుడు సిద్ధిక్ కార్యకర్తలు పాల్గొన్నారు.


## ఘనంగా వరల్డ్ ఆప్తోమెంటరీ వేడుకలు.

**- యువసేవకులు మల్లెల రమేష్ కి ఘన సన్మానం.**




**పుట్టపర్తి మార్చి22 : సీమ వార్త** :పుట్టపర్తి లో పుట్టపర్తి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ ఆఫ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో వరల్డ్ ఆప్తోమెటరీ డే సందర్భంగా పుట్టపర్తి ఇన్స్టిట్యూట్ అఫ్ మెడికల్ సైన్స్ అండ్ టెక్నాలజీ లో ఆదివారంఘనంగా వేడుకలు ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బొగ్గు సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గౌనిపల్లి యువసేవకులు మల్లెల రమేష్ కి మూమెంట్స్ నీ అందజేశారు..ఈ కార్యక్రమంలో డాక్టర్ నవ్య, వేణుగోపాల్, హనుమంతు మరియు గౌనిపల్లి యువ సేవకులు మల్లెల రమేష్, రాజశేఖర్, సత్యనారాయణ, సుధాకర్, రఘు, ప్రభావతి, విజయలక్ష్మి, శ్రీదేవి పాల్గొన్నారు. అలాగే పూర్వ విద్యార్థులు మరియు ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. అలాగే పీస్ వెల్ఫేర్ సొసైటీ తరపున సేవలు చేసిన వారికి ప్రత్యేక అవార్డులను ప్రదానం చేశారు.ఆప్తో మెంట్ రంగంలో సేవలందిస్తున్న వారిని గౌరవిస్తూ నిర్వహించిన ఈ వేడుకల్లో విద్యార్థులు ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. తమ వృత్తి పట్ల మరింత నిబద్ధతతో ముందుకు సాగాలని సంకల్పించారు.

## గోరంట్ల లో....ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు









**గోరంట్ల మార్చి 22 సిమ వార్త.:**గోరంట్ల పట్టణంలో ఉగాది ఉత్సవం మరియు పథ సంచలన్ కవాత్ జరిగింది ముఖ్య అతిథి గా కెంపుల లక్ష్మీ నారాయణ ప్రిన్సిపాల్ ప్రధాన వక్తగా విభాగ్ శారీర క్ ప్రముఖ శ్రీ నల్లప్ప గారు మరియు అర్ ఎస్ ఎస్ కార్య కర్త శ్రీ సరస్వతి విద్యా మందిర హెడ్మాస్టర్ పి వి చలపతి,హరి వేణుగోపాలరెడ్డి మధు స్వామి చంద్ర రెడ్ క్రాస్ చైర్మన్ సురేష్,, దేవరాజు, నరసింహప్ప, బీజేపీ లక్ష్మీనారాయణ, బొట్టు శ్రీనివాసులు, నరేష్, గంగాధర్, పాల్గొన్నారు కార్యక్రమం లో 50 మంది కార్యకర్తలు పాల్గొన్నారుద

## వాహనాలను తనిఖీ చేసిన ఎస్ ఐ సుమతి....



వాహనాల తనిఖీ కార్యక్రమంలో పాల్గొన్న పోలీసులు

**గాండ్లపెంట, మార్చి 22 సీమవార్త..:** మండల కేంద్రానికి సమీపంలోని ప్రధాన రహదారిపై ఆదివారం సాయంత్రం స్థానిక ఎస్సై సుమతి ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అధిక లోడుతో వెళ్తున్న ఆటోలను పోలీసులు అడ్డగించారు. అలాగే లైసెన్స్ లేని ద్విచక్ర వాహనదారులను ఆపి రికార్డులు మరియు హెల్మెట్ లేని వారికి అపరాధ రుసుం విధించారు. ముఖ్యంగా కదిరి రాయచోటి మార్గంలో సకాలంలో తగినన్ని బస్సులు సమయానికి రాకపోవడంతో ఈ మార్గంలోని ప్రయాణికులు గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో అధికలోడుతో ఆర్టీసీ బస్సులు వెళ్తున్నాయి. కనీసం ఆటోలను కూడా పోలీసులు తిరగనివ్వకపోవడంతో గంటల తరబడి బస్సుల కోసం వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొందని పలువురు ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఆర్టీసీ అధికారులు ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని సకాలంలో ఆర్టీసీ బస్సులను నడపాల్సిందిగా ప్రయాణికులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ తో పాటు హోంగార్డులు మౌల,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నీ లో విజేతగా గౌడనకుంట జట్టు

**అమరాపురం మార్చి 22 సీమవార్త:** మండల పరిధిలోని తమ్మడేపల్లి గ్రామంలో ఉగాది పండుగను పురస్కరించుకొని నాలుగు రోజులపాటు టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ను గ్రామ పెద్దల సహకారంతో యువకులు నిర్వహించారు. గ్రామపంచాయతీ పరిధిలోని దాదాపు పది జట్లు టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొనగా ఫైనల్ నందు విజేతగా గౌడనకుంట జట్టు నిలిచింది. విన్నర్ జట్టు గౌడనకుంట క్రీడాకారులకు షీల్డ్ తో పాటు మొదటి బహుమతి 15వేలు రూపాయలు దాత సర్పంచ్ సదానంద గౌడ్ చేతుల మీదుగా బెంగళూరు కృష్ణమూర్తి, నియోజకవర్గ తెలుగు యువత కార్యదర్శి హెచ్ .పి. హనుమంతరాయ తదితరులు అందజేశారు. అదేవిధంగా ద్వితీయ బహుమతిని రన్నర్ జట్టు నాగోనపల్లి క్రీడాకారులకు దాత మాజీ ఎంపిటిసి చంద్రప్ప 10 వేల రూపాయలు మరియు షీల్డ్ ను స్థానిక నాయకుల సమక్షంలో చేశారు అందజేశారు. అదేవిధంగా మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డును నాగోనపల్లి క్రీడాకారుడు కృష్ణ కు అందజేసి యువకులు మరియు నాయకులు,



గ్రామ ప్రజలు క్రీడాకారులను అభినందించారు. పండుగల సందర్భంగా క్రీడా పోటీలను నిర్వహించడం ద్వారా యువతకు చెడు వ్యసనాలు నుండి తప్పించడంతోపాటు మానసిక శారీరక సంతృప్తిని అందించడానికి తోడ్పడుతుందన్నారు. గెలుపుతో పాటు ఓటమిని కూడా సమానంగా స్వీకరించాలని ఈ సందర్భంగా సర్పంచ్ సదానంద గౌడ్, బెంగళూరు



కృష్ణమూర్తి, నియోజకవర్గ తెలుగు యువత కార్యదర్శి హెచ్.పి. హనుమంతరాయ, మాజీ ఎంపిటిసి చంద్రప్ప, పిజె తిప్పేస్వామిలు క్రీడాకారులకు తెలియజేశారు. ఉగాది పండుగ సందర్భంగా నాలుగు రోజులపాటు ఉత్సాహంగా యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు


# బండమీదపల్లిలో సల్లాపురమ్మ పార్వేట ఉత్సవంలో ఎమ్మెల్యే దగ్గుపాటి

- కుటుంబసభ్యులతో కలిసి స్వగ్రామంలో గడిపిన ఎమ్మెల్యే
- బంధువులు, ఆత్మీయ మిత్రులతో విందు ఏర్పాటు.. పాత జ్ఞాపకాలు నెమరు వేసుకున్న ఎమ్మెల్యే
- స్వగ్రామంలో సొంత మనషులతో సరదాగా గడిపిన ఎమ్మెల్యే

**రాప్తాడు మార్చి 22 సిమ వార్త.:** రాప్తాడు మండలం బండమీదపల్లిలో జరిగిన సల్లాపురం పార్వేట ఉత్సవంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. గ్రామంలో ప్రతి ఏటా ఉగాది సందర్భంగా సల్లాపురమ్మ అమ్మవారికి ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా ఆదివారం జరిగిన పార్వేట ఉత్సవంలో ఎమ్మెల్యే దగ్గుపాటి తన కుటుంబసభ్యులతో కలిసి పాల్గొన్నారు. అమ్మవారికి



ప్రత్యేక పూజలు నిర్వహించి.. మొక్కులు తీర్చుకున్నారు. అర్చకులు ఎమ్మెల్యేకు తీర్థప్రసాదాలు అందజేశారు. అలాగే నసనకోటలోని ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో కూడా కుటుంబసభ్యులతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన తన ఇంటి వద్ద బంధుమిత్రులకు, ఆత్మీయులకు ప్రత్యేకంగా విందు ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్కర్ని ఆప్యాయంగా పలుకరిస్తూ గ్రామంలో సందడిగా గడిపారు. శనివారం రాత్రి నుంచి



ఆదివారం వరకు ఆయన గ్రామంలో ఉన్నారు. గ్రామంలో సొంత మనుషుల మధ్య ఇలా ఆహ్లాదంగా గడిపి చాలా రోజులైందని.. మనం ఏ స్థాయికి వెళ్లినా.. స్వగ్రామంలో మన వారి మధ్య ఉండే అనుభూతి వేరే ఉంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. గ్రామాల్లో జరిగే ఉత్సవాలు అందరి మధ్య ఒక స్నేహపూర్వకమైన వాతావరణాన్ని, ఐక్యతను తెలియజేస్తాయన్నారు.

# యుటిఎఫ్ తలపెట్టిన నిరాహార దీక్షను విజయవంతం చేయండి.

- యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి.
- జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ నాయక్.

**ధర్మవరం మార్చి 22,సీమ వార్త ;** యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యోగ ఉపాధ్యాయుల పెన్షనర్ల ఆర్థిక సమస్యల పరిష్కారం కొరకు నిర్వహించే దీక్షను మార్చి 24వ తేదీన విజయవంతం చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయ చంద్ర రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ నాయక్, జిల్లా కార్యదర్శి అమర్ నారాయణరెడ్డి విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా నిరాహార దీక్ష కొరకు అనుమతి కోరుతూ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ నాగేంద్రప్రసాద్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఉద్యోగ ఉపాధ్యాయుల పిఆర్సి ఏర్పాటు, పెండింగ్ డి.ఏ.లు,




బకాయిల చెల్లింపు, మెమో నెంబర్ 57 వర్తింపు, సిపిఎస్ రద్దు తదితర ఆర్థిక సమస్యల పరిష్కారం కొరకు యుటిఎఫ్ రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపుమేరకు 2026 మార్చి 24వ తేదీ, మంగళవారం రోజున జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాలలో ఒకరోజు నిరాహార దీక్షలను చేపట్టనున్నట్లు వారు తెలిపారు. ఈ నిరాహార దీక్ష తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తమ డిమాండ్ల వివరాలను తెలుపుతూ పిఆర్సి కమీషన్ చైర్మన్ ను వెంటనే నియమించాలి అని, 29 శాతం ఐ.ఆర్. వెంటనే ప్రకటించాలి అని, పెండింగ్ డి.ఏలు విడుదల చేయాలి అని,ఉద్యోగుల, పెన్షనర్ల బకాయిల చెల్లింపుకు రూట్ మ్యాప్ ప్రకటించాలి అని తెలిపారు. అదేవిధంగా సిపిఎస్ రద్దు చేయాలి అని, మెమో 57 ప్రకారం 2004కు ముందు నియామక ప్రక్రియ పూర్తి అయిన వారికి పాత పెన్షన్ అమలు చేయాలి అని,హెల్త్ కార్డుల, మెడికల్ బిల్స్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి అని,కోవిడ్ సమయంలో మరణించిన 953 పంచాయతీ రాజ్ ఉద్యోగ, ఉపాధ్యాయుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు కల్పించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

# యుటిఎఫ్ తలపెట్టిన నిరాహార దీక్షను విజయవంతం చేయండి.

- యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి.
- జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ నాయక్.

**ధర్మవరం మార్చి 22,సీమ వార్త ;** యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యోగ ఉపాధ్యాయుల పెన్షనర్ల ఆర్థిక సమస్యల పరిష్కారం కొరకు నిర్వహించే దీక్షను మార్చి 24వ తేదీన విజయవంతం చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయ చంద్ర రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ నాయక్, జిల్లా కార్యదర్శి అమర్ నారాయణరెడ్డి విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా నిరాహార దీక్ష కొరకు అనుమతి కోరుతూ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ నాగేంద్రప్రసాద్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఉద్యోగ ఉపాధ్యాయుల పిఆర్సి ఏర్పాటు, పెండింగ్ డి.ఏ.లు, బకాయిల చెల్లింపు, మెమో నెంబర్ 57 వర్తింపు, సిపిఎస్



రద్దు తదితర ఆర్థిక సమస్యల పరిష్కారం కొరకు యుటిఎఫ్ రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపుమేరకు 2026 మార్చి 24వ తేదీ, మంగళవారం రోజున జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాలలో ఒకరోజు నిరాహార దీక్షలను చేపట్టనున్నట్లు వారు తెలిపారు. ఈ నిరాహార దీక్ష తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తమ డిమాండ్ల వివరాలను తెలుపుతూ పిఆర్సి కమీషన్ చైర్మన్ ను వెంటనే నియమించాలి అని, 29 శాతం ఐ.ఆర్. వెంటనే ప్రకటించాలి అని, పెండింగ్ డి.ఏలు విడుదల చేయాలి అని,ఉద్యోగుల, పెన్షనర్ల బకాయిల చెల్లింపుకు రూట్ మ్యాప్ ప్రకటించాలి అని తెలిపారు. అదేవిధంగా సిపిఎస్ రద్దు చేయాలి అని, మెమో 57 ప్రకారం 2004కు ముందు నియామక ప్రక్రియ పూర్తి అయిన వారికి పాత పెన్షన్ అమలు చేయాలి అని,హెల్త్ కార్డుల, మెడికల్ బిల్స్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి అని,కోవిడ్ సమయంలో మరణించిన 953 పంచాయతీ రాజ్ ఉద్యోగ, ఉపాధ్యాయుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు కల్పించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## హరీష్ రావు కృషివల్లే ఈ-ఆయిల్ ఫామ్ కర్మాగారం

**బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పొనగంటి శ్రావణ్ కుమార్**

**హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం**

**హుజురాబాద్ :** సిద్దిపేటలో ముఖ్యమంత్రి ప్రారంభించనున్న ఈ ఆయిల్ ఫామ్ అనేది మాజీ మంత్రి హరీష్ రావు కృషివల్లే నిర్మాణం జరిగిందని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పొనగంటి శ్రావణ్ కుమార్ అన్నారు. ఆయన విలేకరులతో ఆదివారం మాట్లాడారు. హరీష్ రావు కృషి ఫలితంగా ఏర్పాటైన ఆయిల్ ఫామ్ కర్మాగారాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించడమంటే అది ఏంటో ఆలోచించాలన్నారు. పామాయిల్ మొక్కలను పెంచేందుకు రైతులు ముందుకు రాకపోవడంతో స్వయంగా వారి వద్దకు వెళ్లి నేనున్నానంటూ హామీ ఇచ్చి పామాయిల్ సాగును చేయించారని గుర్తు చేశారు. పేద ప్రజల ఇండ్లు కూలగొట్టడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమా అని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ 420 ప్రభుత్వాన్ని, పార్టీని బొంద పెట్టే రోజులు దగ్గరపడ్డాయని అన్నారు. కూలగొట్టడం, చెడగొట్టడం తప్ప ఈ ప్రభుత్వానికి నిర్మాణాలు గానీ, ఆవిష్కరణలు గానీ చేసే చిత్తశుద్ధి ఈ ప్రభుత్వానికి లేదని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోపే హామీలను నెరవేరుస్తామని, డబ్బాలు కొట్టిన ఈ చేతగాని ప్రభుత్వం రెండున్నర సంవత్సరాలు గడిచిన అమలు చేయడం లేదని వాపోయారు.




## కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించిన వన్ టౌన్ సి ఐ నాగేంద్ర ప్రసాద్.

- సెర్చ్ కార్యక్రమంలో పాల్గొన్న వన్ టౌన్ పోలీసులు.

**ధర్మవరం మార్చి 22,సీమ వార్త ;** శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, ఇంచార్జ్ డిఎస్పి నర్సింగప్ప ఆదేశాల మేరకు వన్ టౌన్ పరిధిలోగల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ పురం ఎర్రగుంట లో కార్డెన్ సర్చ్ నిర్వహించినట్లు వన్ టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్ తెలిపారు. వీరితో పాటు వన్ టౌన్ ఎస్ఐ ఉమాదేవి, టూ టౌన్ ఎస్ఐ వీరేష్, సిబ్బంది ఇంటింటా సోదాలు నిర్వహించారు. ఏ ఇంటిలో అయినా డ్రగ్స్, అనుమానిత వస్తువులు





ఉన్నాయా అన్న కోణంలో సోదాలు నిర్వహించారు. అనంతరం సీఐ నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, డ్రగ్స్ నివారణ లక్ష్యంగా తాము ఈ సోదాలు నిర్వహించామని, గంజాయి సహా ఇతర మత్తు పదార్థాల సరఫరాకు చెక్కు పెట్టే దిశగా కార్యచరణ చేపట్టామని తెలిపారు. గంజాయి, రౌడీషీటర్లు, పాత నేరస్తులు, నాటు సారా విక్రయించే వారిపై ప్రత్యేక నిఘా పెట్టి సోదాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం పాత నేరస్తులకు, రౌడీ షీటర్లతో మాట్లాడుతూ, చట్టపరంగా జీవించాలని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడవద్దని, గొడవలకు దిగితే కఠిన చర్యలతో పాటు పట్టణ బహిష్కరణ ఉంటుందని హెచ్చరించడం జరిగిందని తెలిపారు. కొత్త వ్యక్తులు ఎవరైనా కనపడితే డైల్ 100కు గాని, పోలీస్ స్టేషన్ కు గాని వెంటనే సమాచారము ఇవ్వాలని తెలిపారు. ప్రజలందరూ కూడా చట్టానికి సహకరిస్తే ప్రజలందరికి సరైన న్యాయంతో పాటు భద్రత కూడా ఏర్పడుతుందని తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరిస్తే భద్రత, సరియైన న్యాయం చేకూర్చుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ప్రతిరోజూ పండుగే..



-మొదటిపేజీ తరువాయి

మంత్రి కొలుసు పార్థసారథితో కలిసి మంత్రి సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, బ్రిటీషర్ల దాష్టీకాలను ఎదిరించి... మొట్టమొదటి స్వాతంత్ర్య పోరాటం జరిపిన యోధుడు వడ్డే ఓబన్న అని కొనియాడారు. ఓబన్న చేసిన పోరాటాన్ని ముందు తరాలకు తెలియజేయాలని సీఎం చంద్రబాబు సంకల్పించారన్నారు. దీనిలో భాగంగా ఓబన్న జయంతిని అధికారికంగా, రాష్ట్ర పండుగగా నిర్వహించాలని శాశ్వత జీవో జారీచేశారన్నారు. గత సంవత్సరం గుంటూరులో, ఈ ఏడాది అనంతపురంలో ఓబన్న జయంతిని అధికారికంగా జరుపుకున్నామన్నారు. నూజివీడులో వడ్డే ఓబన్న విగ్రహం ఆవిష్కరించడం అభినందనీయమని మంత్రి సవిత కొనియాడారు.

**ఎంఎస్ఎంఈ పార్కుల్లో బీసీలకు ప్రాధాన్యం**

కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి సవిత తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేసిందన్నారు. ఉగాది సందర్భంగా నిరుద్యోగ యువతకు మంత్రి నారా లోకేశ్ శుభవార్త చెబుతూ, జాబ్ క్యాలెండర్ విడుదల చేశారన్నారు. దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ పథకానికి సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారన్నారు. ప్రభుత్వ పథకాలతో ఎక్కువగా లబ్ధి పొందేది బీసీలేనని మంత్రి స్పష్టం చేశారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో రాష్ట్రంలో ప్రతి రోజూ పండుగ వాతావరణమే ఉంటోందన్నారు. బీసీలను అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేసిన ఘనత టీడీపీ ప్రభుత్వాలవేనన్నారు. బీసీ రక్షణ చట్టం తుది ముసాయిదా సిద్ధమైందని, త్వరలోనే ఈ చట్టాన్ని అమలు చేయనున్నామని తెలిపారు. సీఎం చంద్రబాబు కేబినెట్ లో ఎనిమిది మంది బీసీ మంత్రులకు కీలక శాఖలు అప్పగించారన్నారు. కేంద్రమంత్రిగా బీసీ సామాజిక వర్గానికి చెందిన కింజరాపు రామ్మోహననాయుడికి అవకాశమిచ్చారన్నారు. రాష్ట్రంలో ప్రతి నియోజక వర్గంలోనూ ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నామని, వాటిలో బీసీలకు ప్రాధాన్యమిస్తున్నామని మంత్రి సవిత వెల్లడించారు.

**వడ్డెర్లకు చంద్రన్న వెన్నుదన్ను**

వడ్డెర్ల సామాజిక వర్గీయులకు అన్నివిధాలా సీఎం చంద్రబాబు వెన్నుదన్నుగా నిలుస్తున్నారని మంత్రి సవిత తెలిపారు. వడ్డెరలకు మైనింగ్ లీజుల్లో 15 శాతం రాయితీ కల్పించామన్నారు. వడ్డెరలకు మైనింగ్ లీజు రిజర్వేషన్లు రద్దు చేసిన ఘనుడు జగన్ అని విమర్శించారు. వడ్డెర్లను ఎస్టీలో చేర్చే విషయమై సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లనున్నట్లు మంత్రి సవిత తెలిపారు.

**జగన్ హయాంలో బీసీల హక్కులు భూ స్థాపితం**

అనంతరం తనను కలిసిన విలేకర్లతో మంత్రి కొలుసు పార్థసారథితో కలిసి మంత్రి సవిత మాట్లాడారు. బీసీల అభ్యున్నతి కోసం అన్న ఎన్టీఆర్ విశేష కృషి చేశారన్నారు. బీసీలకు సీఎం చంద్రబాబు వెన్నుదన్నుగా నిలిచారన్నారు. జగన్ హయాంలో బీసీల హక్కులు భూ స్థాపితమయ్యాయన్నారు. మెగా డీఎస్సీ నిర్వహించి శభాష్ అనిపించుకున్న మంత్రి నారా లోకేశ్ త్వరలో మరో డీఎస్సీ నిర్వహించడానికి సిద్ధమవుతున్నారన్నారు. మహిళల సంక్షేమానికి సీఎం చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. దీపం 2, స్త్రీ శక్తి, తల్లికి వందనం వంటి ఎన్నో పథకాలు అమలుచేసి, మహిళా పక్షపాతినని సీఎం చంద్రబాబునాయుడు నిరూపించుకున్నారన్నారు. జగన్ మాత్రం అందుకు విరుద్ధంగా ఆస్తుల కోసం తల్లిని, చెల్లిని కోర్టుకు ఈడ్చారని మంత్రి సవిత మండిపడ్డారు. అంతకుముందు నూజివీడుకు వచ్చిన మంత్రి సవితకు కూటమి శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. భారీ ర్యాలీ నిర్వహించి, గజమాలతో సత్కరించి అడుగడుగునా బ్రహ్మరథం పట్టాయి. మంత్రి కొలుసు పార్థసారథితో కలిసి స్వాతంత్ర సమర యోధుడు, రేనాటి వీరుడు వడ్డే ఓబన్న విగ్రహాన్ని మంత్రి సవిత ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర్ల డవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఎం.ఈశ్వరరావు, డైరెక్టర్లు, ఉమ్మడి కృష్ణా జిల్లా వడ్డెర్ల సంక్షేమ సంఘ ప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, వడ్డెర సామాజిక వర్గీయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాసర ఆర్జీయూకేటీ విద్యార్థులకు సెలవులు




**నిర్మల్ :** జిల్లాలోని బాసరలో ఉన్న ఆర్జీయూకేటీ -బాసర , పీయూసీ-1, ఇ-1, ఇ-2 విద్యార్థులకు ఆర్జీయూకేటీ అకడమిక్ విభాగం సెలవులను ప్రకటించింది. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. యూనివర్సిటీలో చదువుతున్న పీయూసీ-1 , ఇ-1 ,ఇ-2 విద్యార్థులకు ఈ నెల 23 నుంచి సెలవులు ప్రకటిస్తున్నట్లు అకడమిక్ అండ్ ప్లానింగ్ అసోసియేట్ డీన్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల విద్యా క్యాలెండర్‌కు ఎటువంటి నష్టం వాటిల్లకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. తరగతులు తిరిగి ఎప్పుడు ప్రారంభమవుతాయనే విషయాన్ని త్వరలోనే అధికారికంగా ప్రకటిస్తామని వివరించారు. ?విద్యార్థులు ఈ విరామ సమయాన్ని వృథా చేయకుండా చదువుపై దృష్టి సారించాలని సూచించారు. తదుపరి ఆదేశాల కోసం యూనివర్సిటీ అధికారిక వెబ్‌సైట్ లేదా సమాచార మాధ్యమాలలో చూసుకోవాలని సూచించారు.

## 31 న గోదావరిఖనిలో
## సాయంత్రం వేలాది మందితో శోభయాత్ర



**కోల్ సిటీ :** హనుమాన్ జయంతి సందర్భంగా ఈనెల 31న గోదావరిఖనిలో పెద్ద ఎత్తున తలపెట్టిన వీర హనుమాన్ విజయ యాత్ర కు ఇంటికొకరు వేలాదిగా తరలి రావాలని వీహెచ్పీ కార్యదర్శి అయోధ్య రవీందర్ తెలిపారు. గోదావరిఖని శ్రీ కోదండ రామాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ గట్ల రమేష్, ఆలయ ఈవో ఎం.శంకరయ్యతో కలిసి ఆదివారం వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 31న సాయంత్రం 6 గంటలకు నగరంలో జరిగే వీర హనుమాన్ శోభాయాత్రకు హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. శ్రీ కోదండ రామాలయం నుంచి మారుతీ నగర్ హనుమాన్ దేవాలయం వరకు ర్యాలీ సాగుతుందనీ, పార్టీలకు అతీతంగా హిందూ సంఘటన శక్తిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. హిందూ ధర్మం పరిరక్షణ కోసం యువత బాధ్యతగా ఈ ర్యాలీలో పాల్గొని హిందూ సంఘటిత శక్తిని చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ నగర కార్యదర్శి మునిగాల సంపత్, కౌటం సతీశ్, దాసరి విజయ్, అర్చకులు శశిధర చార్యులు, ఆడిగొప్పుల రాజు, భజరంగ్ దళ్ కన్వీనర్ సంపత్ యాదవ్, కన్వీనర్ దిగంబర్, మ్యాడగోని అరవింద్, ఆరెల్లి జలంధర్, సురేష్ భవాని, శ్రావణ్, లింగన్న, సురేశ్, ఆలయ సీనియర్ అసిస్టెంట్ సుధాకర్ తోపాటు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో ప్రైవేటు బిల్లును ఆమోదించాలి..
## మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్




**గంగాధర :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్ రావు ఆధ్వర్యంలో అసెంబ్లీలో ప్రవేశపెట్టే ప్రైవేటు బిల్లును ప్రభుత్వం ఆమోదించాలని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన బడ్జెట్ మోసం చేసేలా ఉందని ఎద్దేవా చేశారు. గంగాధర మండలంలోని మధురానగర్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఏ వర్గానికి అనుకూలంగా లేదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతం కరువుతో అల్లాడిందని, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని దేశానికే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దాడని గుర్తు చేశారు. ప్రజలకు న్యాయం చేకూరేలా నాటి కేసీఆర్ బడ్జెట్ ఉంటే, ప్రజలను మోసం చేసేలా రేవంత్ రెడ్డి బడ్జెట్ ఉందని ఎద్దేవా చేశారు. బడ్జెట్లో వ్యవసాయ రంగానికి రూ.23,170 కోట్లు మాత్రమే వ్యవసాయ రంగానికి కేటాయించిన నిధులు రైతుబంధు ఇవ్వడానికి మాత్రమే సరిపోతుందన్నారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆరు గ్యారంటీలను అమలు అమలు చేసే, చట్టబద్ధత కల్పించడానికి తొలి సంతకం చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట తప్పాడని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్ రావు ఆధ్వర్యంలో వచ్చే శుక్రవారం అసెంబ్లీలో ప్రైవేటు బిల్లు ప్రవేశ పెట్టనున్నట్లు, దమ్ముంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రైవేటు బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేశారు. నాడు బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో రూ.2 లక్షల కోట్ల అప్పు మాత్రమే చేసి కాళేశ్వరం ప్రాజెక్ట్, సెక్రటేరియట్, కలెక్టరేట్ భవనాలు కట్టించారని, మెడికల్ కాలేజీలు, గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేశారని, ప్రాజెక్టులు పూర్తి చేసి వ్యవసాయాన్ని పండుగలా మార్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మూడేళ్లలోనే రూ.3లక్షల27 వేల కోట్ల అప్పు చేసి ఏం చేసిందో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మూడేళ్లలో 60 సార్లు ఢిల్లీకి వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి సూట్ కేసులో తీసుకువెళ్లి రాహుల్ గాంధీకి ఇవ్వడమే పనిగా పెట్టుకున్నాడని ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీలకు కట్టుబడి ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంకణాల విజేందర్ రెడ్డి, రామిడి సురేందర్, వేముల దామోదర్, శ్రీమల్ల మేఘరాజు, ఎండీ నజీర్, మడ్లపెల్లి రమేష్, ముక్కెర మల్లేశం, నాగారపు సత్యనారాయణ, ఆకుల శంకరయ్య, రాసూరి మల్లేశం, పంజాల ఆంజనేయులు, దోమకొండ మల్లయ్య, ఎండీ అబ్బాస్, మామిడిపల్లి అఖిల్, గంగాధర నగేష్, గుడిసె తిరుపతి, కళ్లేపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో వెనకడుగు లేదు





**కనగానపల్లి మార్చి 22 సీమ వార్త.**

గత 20నెలల్లో అభివృద్ధి చేయడంలో ఎక్కడా వెనుకడుగు వేయలేదని.. కానీ చేసింది చెప్పడంలో పార్టీ శ్రేణులు వెనుకబడ్డారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, హిందూపురం ఎంపీ పార్థసారథి అన్నారు. కనగానపల్లి మండలం ముత్తవకుంట్ల గ్రామంలో 3.30కోట్లతో 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్, 80లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు ప్రారంభోత్సవ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే, ఎంపీకి గ్రామస్థులు, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ముత్తవకుంట్ల, తల్లిమడుగుల, బాలేపాళ్యం, నెమలివరం గ్రామాలకు సంబంధించి 3.30 కోట్లతో నిర్మించిన 33/11కే.వి. విద్యుత్ సబ్ స్టేషన్ ను ప్రారంభించారు. అనంతరం 5080లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ పార్టీ నాయకులు ఎంపీ పార్థసారథిని కలిసి పంచాయతీలో అభివృద్ధి కార్యక్రమాలకు కోటి రూపాయలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ సబ్ స్టేషన్ రావడంతో ఈ ప్రాంతంలో విద్యుత్ సమస్యలకు పరిష్కారం చూపినట్టైందన్నారు. తిరుపతిలో పని చేస్తున్న విద్యుత్ శాఖ అధికారి సంపత్ కుమార్ సహకారంతో మన ప్రాంతానికి కావాల్సిన ట్రాన్స్ ఫార్మర్లు, సబ్ స్టేషన్లు తీసుకొస్తున్నామన్నారు. గత వైసీపీ పాలనలో ఎక్కడా అభివృద్ధి జరగలేదని.. ఒక అవగాహన రాహిత్యం ఉన్న వ్యక్తి పాలన సాగిస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ప్రజలు చూశారన్నారు. రాష్ట్రం ఆర్థికంగా 20ఏళ్లు వెనక్కు వెళ్లిపోయిందన్నారు. పోలవరం పూర్తికాక సాగునీటి సమస్యలు ఏర్పడ్డాయన్నారు. చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రాన్ని గాడిలో పెట్టారన్నారు. ఓ వైపు పోలవరం పూర్తి చేస్తూ ఇంకోవైపు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్ని అమలు చేస్తున్నారన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టును పూర్తి చేసి ఇటు మడకశిర, కుప్పం వరకు నీరు తీసుకెళ్లడం, హిందూపురంకు వెళ్లే కాలువ వెడల్పు, పేరూరు ప్రాజెక్టుకు నీరందించే కాల్వల నిర్మాణం వేగంగా సాగుతున్నాయన్నారు. పేరూరు ప్రాజెక్టుకు భూములిచ్చిన రైతులకు 100కోట్లు విడుదల చేస్తున్నారన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా సీసీ రోడ్ల నిర్మాణం జరుగిందన్నారు. ఎంపీ నిధులు కూడా రాప్తాడుకు ఎక్కువగా ఇస్తున్నట్టు చెప్పారు. ఆరోజు అనేక కష్టాలు, పోరాటాలు చేసి అధికారంలోకి వచ్చి ఇంత అభివృద్ధి చేస్తుంటే.. దీనిని చెప్పుకోవడంలో మాత్రం వెనుకపడ్డారన్నారు. స్త్రీ శక్తి, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవా, ఉద్యోగాల కల్పన వంటివి ఇన్ని జరుగుతున్నా.. చెప్పుకోవడంలో విఫలమవుతున్నామన్నారు. నాయకులు కూడా దీనిని ప్రజల్లోకి తీసుకెళ్లడం లేదన్నారు. తాను అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడు తెలుగుదేశం పార్టీకి కరుడుగట్టిన తీవ్రవాదిలా ఉంటానని స్పష్టం చేశారు. మరోవైపు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ఈ విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు ద్వారా ప్రజలకు, రైతులకు నాణ్యమైన నిరంతర విద్యుత్ అందిస్తున్నామన్నారు. నా గెలుపులో కీలకంగా ఉన్న ముత్తవకుంట్ల పంచాయతీ అంటే ఎంతో ఇష్టమని.. ఇక్కడ ఒకే రోజు సుమారు నాలుగు కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈ మండలంలో ఈ విద్యుత్ సబ్ స్టేషన్ తో పాటు సుమారు 20కోట్లతో సి.సి. మరియు బి.టి. రోడ్లు నిర్మించామన్నారు. సోమరవాండ్లపల్లి రిజర్వాయర్ నిర్మాణంతో ఈ ప్రాంతంలో శాశ్వతంగా సాగు, తాగునీటి సమస్యకు పరిష్కారం చూపించబోతున్నట్టు చెప్పారు. భానుకోట, వేపకుంట, మద్దలచెరువు, కేవన్ పాళ్యం, శివపురం, శివపురం కొట్టాల గ్రామాలకు ఒక విద్యుత్ సబ్ స్టేషన్, చంద్రాచర్ల, దాదులూరు, కుర్లపల్లి,



ఎగువతండా, దిగువ తండా లకు ఒక విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు చేయాలని రైతులు కోరారన్నారు. పై రెండు ప్రాంతాలతోపాటు న్యామద్దల, మన్నీల, ఆలమూరు, సోమలదొడ్డి, బండమీదపల్లి గ్రామాలలో సబ్ స్టేషన్స్ నిర్మించాలని ప్రతిపాదనలు పంపామని.. వాటితో పాటు ట్రాన్స్ ఫార్మర్లు కూడా మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఇటు శ్రీ సత్యసాయి జిల్లాలోని మూడు మండలాలు, అనంతపురం జిల్లాలోని మూడు మండలాల్లో ఎప్పుడూ లేని విధంగా సీసీ రోడ్ల నిర్మాణం, విద్యుత్ సబ్ స్టేషన్ లు నిర్మాణం, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. 20నెలల్లో అభివృద్ధితో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. తాజాగా ఉగాది సందర్భంగా మంత్రి నారా లోకేష్ 10వేల ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్ కూడా విడుదల చేశారన్నారు. త్వరలోనే 10లక్షల వరకు రాష్ట్రంలో కొత్త పింఛన్లు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇంత చేస్తుంటే వీటి గురించి ప్రజలకు చెప్పడంలో కొంత నిర్లక్ష్యం కనిపిస్తోందన్నారు. కొన్ని చోట్ల దీనిపై బలంగా ప్రచారం చేస్తున్నా.. కొందరు నాయకులు వెనుకబడ్డారన్నారు. అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడటం లేదని.. చేసింది చెప్పడంలోనే మీరు వెనుకబడుతున్నారని ఈ విషయంలో మార్పు రావాలని ఎమ్మెల్యే సునీత సూచించారు...

# అడుగంటి పోతున్న అడ

**కుమ్రం భీం ఆసిఫాబాద్ :** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం సమీపంలోని కుమ్రం భీం ప్రాజెక్టు అడుగంట పోతున్నది. 45,500 వేల ఎకరాలకు సాగునీరందించే లక్ష్యంతో నిర్మించిన ఈ ప్రాజెక్టు సామర్థ్యం 10 టీఎంసీలు కాగా, ప్రస్తుతం రెండు టీఎంసీల నీరు మాత్రమే ఉన్నది. ఎండలు మరింత ముదిరితే డెడ్‌స్టోరేజీకి చేరుకునే అవకాశముండగా, తాగు నీటికి సైతం ఇబ్బందులు తలెత్తే అవకాశమున్నది.



**ఇక ఎండలు ముదిరితే అంతే..**

కుమ్రం భీం (అడ) ప్రాజెక్టును 10 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించారు. జిల్లాలోని ఆసిఫాబాద్, సిర్పూర్-టీ నియోజవర్గాల్లోని 45,500 ఎకరాలకు సాగు నీరందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రస్తుతం ఎండలు తీవ్రం కావడంతో ప్రాజెక్టులో రెండు టీఎంసీల నీరు మాత్రమే ఉన్నది. ఎండలు మరింత ముదిరితే నీటి నిల్వలు మరింత తగ్గే అవకాశముండగా, తాగు నీటికి సైతం ఇబ్బందులు తలెత్తే ప్రమాదమున్నది. మూడేళ్ల క్రితం ప్రాజెక్టు కట్టకు పగుళ్లు తేలడంతో ప్రాజెక్టులో నీటి నిల్వలను అధికారులు తగ్గించారు.

**ప్రాజెక్టు మనుగడకే ముప్పు**

జిల్లాలోనే పెద్ద ప్రాజెక్టుగా పేరున్న కుమ్రం భీం ప్రాజెక్టు (అడ ప్రాజెక్ట్)కు ఈ ఏడాది కూడా మరమ్మతులు చేయకపోవడంతో నీటి సామర్థ్యాన్ని తగ్గించాల్సి వస్తున్నది. మూడేళ్లుగా కట్టకు ఏర్పడిన పగుళ్లు పెరుగుతూ వస్తున్నాయి. మూడేళ్లుగా వర్షాకాలంలో ప్రాజెక్టు కట్ట కొట్టుకుపోకుండా.. వర్షపు నీరు నేరుగా కట్టపై పడకుండా పాలిథిన్ కవర్లు కప్పి ఉంచుతున్నారు. కానీ, ప్రాజెక్టు కట్టకు సన్నగామొదలైన పగుళ్లు.. క్రమంగా పెద్ద బీటలుగా మారుతున్నాయి. కట్టపై వేసిన తారు రోడ్డుకు సైతం బీటలు వస్తుండటం, కట్టకు రక్షణగా నిర్మించిన సైడ్ వాల్స్ వరద తాకిడికి ధ్వంసం కావడంతో క్రమంగా కట్ట బలహీనంగా మారుతున్నది. ప్రభుత్వం మాత్రం మరమ్మతుల కోసం నిధులు కేటాయించడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. దీంతో ప్రాజెక్టు మనుగడకే ముప్పు వాటిల్లే అవకాశమున్నది. ఈ ప్రాజెక్టు ఎంతోకాలం నిలువదేమోనన్న సందేహాలు కలుగుతున్నాయి.

**నివేదికలు పంపినా..!**

అడ ప్రాజెక్ట్ మరమ్మతులకు నోచుకోవడం లేదు. ప్రాజెక్టు మరమ్మతులకు రూ. 5 కోట్లు అవసరమవుతాయని నీటి పారుదల శాఖ అధికారులు ప్రభుత్వానికి నివేదించినప్పటికీ ఎలాంటి స్పందన రావడం లేదు. గత వానకాలంలో ప్రాజెక్టులోకి వరద రాగా, ఎప్పటికప్పుడు గేట్లు ఎత్తి వదిలేయడం వల్ల ఆనకట్ట తాత్కాలికంగా నిలిచింది. కట్ట మట్టి కొట్టుకుపోకుండా ప్లాస్టిక్ కవర్లు కప్పి అధికారులు రక్షించే చర్యలు తీసుకున్నారు. కానీ.. రోజులు గడిచిన కొద్దీ కట్ట కుంగిపోతూనే ఉన్నది. వచ్చే వానకాలం నాటికి ప్రాజెక్టు పరిస్థితి ఎలా ఉంటుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

**డెడ్‌స్టోరేజీకి..!**

అడ ప్రాజెక్టు మరమ్మతులకు సర్కారు నిధులు మంజూరు చేయకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్టు కింద 5 వేల ఎకరాలకు మాత్రమే సాగు నీరు అందుతున్నది. ఇక ప్రాజెక్టు కట్ట కూలిపోతే నీటిని నిల్వ చేసే అవకాశాలు తక్కువ.. ఇక అప్పుడు పంటలు సాగు చేయడం కష్టమేనని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఎండలు దంచికొడుతుండగా.. మరికొన్ని రోజుల్లో ప్రాజెక్టు డెడ్‌స్టోరేజీకి చేరుకునే అవకాశమున్నది. అదే జరిగితే ఇబ్బందులు తప్పవని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

## పెళ్లిళ్లకు, విహారయాత్రలకు అద్దెకు ఆర్టీసీ బస్సులు..
## కోరుట్ల ఆర్టీసీ డిపో మేనేజర్ మనోహర్

**కోరుట్ల :** పెళ్లిళ్లకు, విహారయాత్రలకు, పుణ్యక్షేత్రాల సందర్శనకు అతి తక్కువ ధరలకే అద్దెకు ఆర్‌టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని కోరుట్ల ఆర్టీసీ డిపో మేనేజర్ మనోహర్ పేర్కొన్నారు. ఆయన ఆదివారం మాట్లాడుతూ కోరుట్ల పట్టణ, పరిసర గ్రామాల ప్రజలు ఆర్టీసీ బస్సులను అద్దెకు తీసుకొని క్షేమంగా వెళ్లి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితం, సుఖవంతం, శుభప్రదమని పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ ఆర్టీసీని ఆదరించి సంస్థ పురోగతికి సహకరించాలని కోరారు. ఆర్టీసీ అద్దె బస్సుల బుకింగ్ కోసం 9963961503, 9440485576 సెల్ నెంబర్ల లో సంప్రదించాలని డీఎం సూచించారు.

## తెలంగాణ స్పోర్ట్స్ కరాటే డు అసోసియేషన్
## కార్యదర్శిగా ఐలయ్య

**చిగురుమామిడి :** తెలంగాణ స్పోర్ట్స్ కరాటే డు అసోసియేషన్ కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన డాక్టర్ బొల్లి ఐలయ్య ఎన్నికయ్యారు. ఈ మేరకు హైదరాబాద్‌లో తెలంగాణ స్పోర్ట్స్ కరాటే డు అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెలక్షన్లో మలయాళ రామస్వామి స్టేట్ ప్రధాన కార్యదర్శి, స్టేట్ కరాటే కోశాధికారి మల్లికార్జున్ గౌడ్, సీనియర్ కరాటే మాస్టర్ రాపోలు సుదర్శన్ చేతుల మీదుగా జిల్లా కార్యదర్శిగా నియామక పత్రాన్ని ఆయన ఆదివారం స్వీకరించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన డాక్టర్ బొల్లి ఐలయ్య మాట్లాడుతూ కరాటేలో 20 సంవత్సరాలుగా తను చేసిన సేవలను గుర్తించి